
# "మిస్టర్ అనంత్"

బొమ్మ హేమాదేవి

అనంత్ కిప్పుడు నలభై ఏళ్ళుంటాయి.

మనిషి చూడ్డానికి ఎత్తుగా – దానికి తగ లావుగా మంచి రంగుగా వుంటాడు. మితభాషి, మంచి తెలివైనవాడు. ఆఫీసులో అతన్ని "మిస్టర్ అనంత్" అంటారు. ఇస్త్రీ నలగని పాంట్ - షర్ట్, చెరగని హేర్‌స్టైల్ - అంతా ఎంతో హుందాగా చక్కగా వుంటాడు. ఇంట్లో వాళ్ళు - ఇంటి ప్రక్కవాళ్ళంతా 'అనంతయ్యగారూ' అంటారు. ఇంటికి వచ్చాక ధోవతి –






కందువా. ఆ పేరుకు తగ్గట్టుగా వుంటాడు.

చిన్నతనంలో – ఆటల్లో ప్రైజులు తెచ్చుకునేవాడు. పెద్దయ్యాక చదువులో ఎన్నో ప్రైజులు వచ్చాయి. మొత్తంమీద అనంత్ తాను ఎట్లా ఉండాలనుకుంటే - అట్లా ఉండగలిగే నిగ్రహం – శక్తి, సమర్థత గలవాడు. ఇరవై రెండేళ్ళకే ఎం.కాం. చేసి. ఓ పెద్ద బ్యాంక్‌లో బాధ్యతగల ఉద్యోగమే సంపాదించాడు. బ్యాంక్‌లో ప్యూన్ మొదలుకుని ఆఫీసర్ వరకు అందరికీ తలలో నాలికలా మసలుకునే వాడు. తనకు తెలిసిన వాళ్ళల్లో ఎవరికి కష్టం వచ్చినా – తనకు చేతనైన విధానంలో ఆదుకునేవాడు. ఒక్క మాటలో చెప్పాలంటే. ఎదుటి మనిషి తత్వం గ్రహించి అందుకు తగ్గట్టుగా తాను మసలుకోవటం వల్ల అందరికీ అనంత్ ప్రీతిపాత్రుడయ్యాడు.

ఐతే కాషియర్ మాయ కూడా అనంత్ అంటే అయిష్టం చూపకపోవటం బ్యాంక్‌లో అందరికీ ఆశ్చర్యంగా వుండేది. ఎందుకంటే మాయకి తాను ఉద్యోగం చేసే చోట మనుషులే కాదు. కుర్చీలు. బల్లలు. ఫ్యాన్లు. ఫైళ్ళు చివరకు తాను చేసే ఉద్యోగం కూడా నచ్చేది కాదు. నచ్చకపోవటానికి లక్షా తొంభై కారణాలు ఎవరడిగినా మాయ తడుముకోకుండా చెప్పేసేది. అట్లాంటి మాయకు కూడా అనంత్ నచ్చటం ఆ బ్యాంకి వాళ్ళకే కాదు ఎవరికైనా ఆశ్చర్యంగానే వుంటుంది.

ఓ రోజు దీపక్ మహల్ థియేటర్లో మాయా, అనంత్ కలుసుకున్నారు. పిక్చర్ పేరు 'గూడు లేని గుంట'. పేరు తమాషాగా అనిపించి వచ్చానని చెప్పాడు అనంత్. మాయ నవ్వి "నేనూ అ కారణానే వచ్చాను" అంది.

"కూల్‌డ్రింక్ తాగుతారా? టీనా?" అనంత్ అడగ్గానే "ఎందుకో థియేటర్లో నాకేం తినుకోబుద్ధి వేయదు క్షమించండి." అంది మాయ.

ఈలోగా పిక్చర్ ఆరంభం కావటంతో ఇంక – సంభాషణ ఆగిపోయింది. సినిమా ఐపోవస్తున్నప్పుడు – బైట వర్షం కురుస్తోన్న చప్పుడు వినిపించగానే – మాయ "వర్షం తీవ్రంగా పడుతున్నట్టుంది" అంది.

"వర్షం అంటే మీకు భయమా?" అనంత్ అడిగాడు మెల్లిగా. "కొంచెం భయమే" అంది చిన్నగా నవ్వుతూ. ఈలోపల సినిమా ఐపోయింది. అంతా బైటకు వచ్చారు.... కాని థియేటర్ దాటి బైటకు వెళ్ళేందుకే సాధ్యం కానంత దిట్టంగా కురవసాగింది వాన.

'పిక్చర్ నచ్చిందా?" అనంత్ అడిగాడు సిగరెట్ వెలిగిస్తూ.

"ఆడది ఇల్లు దాటి బైట ప్రపంచంలో అడుగు పెడితే, ఇంచుమించు ప్రతి మగాడి కన్ను ఆడదానిమీదే వుంటుందని – దాటి దాటి చెప్పారు. యౌవనంలో స్త్రీ తోడూ, నీడా లేకుండా వుండటం ఎంత అనర్థదాయకమో బాగా భయం కలిగేట్టు చూపించారు. ఇట్లా నిజంగానే ఎన్నో జరుగుతూనే వున్నాయి. పేపర్లో రోజూ మనం చదువుతూనే వున్నాం. అవే సినిమాల్లో మళ్ళీ చూపించటం-అనవసరం అనిపించింది నాకు...." అంది మాయ.

"అనవసరం ఎందుకౌతుంది? పేపరు చదువుకోలేని వాళ్ళకి - అంటే చదువురాని వాళ్ళకి కూడా ఈ విషయాలన్నీ తెలుస్తాయి కదా?" అనంత్ అన్నాడు.

"అది కాదండి. సమస్యలు ఎంత భయంకరమైనవో చూపించటంతో పాటు వాటిని ఎట్లా ఎదుర్కోవాలో-పరిష్కార మార్గాలు ఏమిటో చూపించటం అవసరం. ఓ రకంగా బాధ్యత కూడా-కాని మన వాళ్ళకు పరిష్కార మార్గాలు చూపించటం అంటే చచ్చేంత భయం. అంతేకాక. ఇట్లా మగవాళ్ళంతా పాపిష్టివాళ్ళు, రాక్షసులు, కాముకులు అన్నట్టు చూపించి, ఇటు ఆడవాళ్ళని మరీ పిరికివాళ్ళుగా తయారుచేస్తున్నారేమోనని... నా మట్టుకు నాకు ఈ విధానం ఏం నచ్చలేదు. మీరే చూశారు కదా? ఆ హీరోయిన్‌కు ఎదురుపడ్డ ప్రతి మగవాడు, ఆమెని కాంక్షించేవాడే. బలవంతం చేసేవాడే. అదే నిజమైతే రోడ్డు మీద ఒక్క ఆడమనిషి కనిపించేది కాదు." మాయ అంది చికాకుగా...

అనంత్ నవ్వి 'మీలాంటి స్త్రీలంతా కలిసైనా మగాళ్ళు మరీ అంత పాడు బుద్ధులుకల వాళ్ళు కారు "అని చాటి చెప్తే బాగుండేదేమో? అన్నాడు.

"మీలాంటి మగవాళ్ళు కూడా గప్‌చుప్‌గా వూరుకొన్నప్పుడు – నా లాంటి ఆడవాళ్ళకి మాత్రం ఏం పట్టింది?" అని – బైటివైపు చూస్తూ "ఈ వాన తగ్గేలా లేదు. ఇంటికి ఆలస్యంగా వెళ్తే అమ్మ తంతుంది." అంది.

"పోనీ? నా స్కూటర్ మీద - డ్రాప్ చేయనా?" అనంత్ అడిగాడు.

మీతోనా' చంపేస్తుంది?' మొదలు భయం నటించి. తర్వాత నవ్వుతూ అంది.

"మనిషన్న తర్వాత ఒకరికి ఒకరు తోడు - ఆ కాస్త నమ్మకం లేకపోతే - ఏం బాగుంటుంది? బాధగనే అన్నాడు అనంత్.

"అమ్మది మాత్రం ఏం తప్పు? మగ మనిషి అంటే ఓ రాక్షసుడు, ఓ దయ్యం, ఓ పులి. ఓ పాము నయం అన్నట్టు - మీ మగవాళ్ళ సినిమాలు కూడా తీసి చూపిస్తుండగా...'

అనంత్ ఇంకో సిగరెట్ వెలిగిస్తూ "పోనీ పెళ్ళి చేసుకోకపోయారా?" అన్నాడు-అన్ని సమస్యలు ఏకంగా పరిష్కారం ఐపోతాయన్నట్టుగా –

మాయ బాధగా నవ్వి. "పెళ్ళికి సరిపడే డబ్బుంటే - ఉద్యోగం చేసేదాన్ని కాదు" అంది.

"మీ వాళ్ళకి కులం పట్టింపు వుందా?" అనంతే అడిగాడు. కొంచెం ఆగి "బోలెడు" అంది. ఎంతో చేతుల్తో చూపిస్తూ మాయ.

"మీ కులం ఏమిటి?" అనంత్ అడిగితే మాయ చెప్పింది.

మరి మనం ఒక్క కులం వాళ్ళంకాము. కాని - నేను డబ్బేం అక్కర లేకుండా మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను - మరి మీ వాళ్ళు ఒప్పుకుంటారా?" అడిగాడు వెంటనే మాయ క్షణం అనంత్ ముఖంలోకి ఆశ్చర్యంగా చూచి.... సర్దుకుని - మళ్ళీ అతని వైపు కృతజ్ఞతగా చూస్తూ - "నా కిష్టమే - నేను ఒప్పుకుంటాను" అంది.

"కాని- మనని కని పెంచిన వాళ్ళకు బాధ కలిగే పనుల్ని - సాధ్యమైనంతగా తగ్గించుకోవాలనుకుంటాను" అని మళ్ళీ "మనం ఈ రకం మాటలు మాట్లాడుకున్నా మనని ఎవరూ గమనించటంలేదు. ఈ విషయాన్ని మీరు గమనిస్తున్నారా?" అన్నాడు.

"ఊఁ...." అని మాయ "వర్షం తగ్గినట్టుంది. ఇహ - నేను వెళ్తానండి" అంది.

ఇంకో రోజు ఉదయం మాయ ఆఫీసుకు వచ్చింది చూశాక అనంత్ మాయ వాళ్ళింటికి వెళ్ళాడు. మాయ తల్లి, వదిన, మేనత కొందరు చిన్న చిన్న పిల్లలున్నారు. ఇంట్లో మాయ తల్లి "ఎవరండి మీరు?" అని అడిగినప్పుడు-

"నా పేరు అనంత్ యం. కామ్. చదివాను. మా బాంక్‌లోనే మాయ పని చేస్తోంది" అన్నాడు.

"ఉహూ" అంది- "ఐతే ఏం" అన్నట్టు.

"మాయకు పెళ్ళి సంబంధం తీసుకొచ్చాను" అన్నాడు అనంత్ కొంచెం ఆగి.

"కూచో నాయనా" అంది మాయ తల్లి. మాయ మేనత్త కూడా వచ్చి కొంచెం దూరంలో నిల్చుంది. "అబ్బాయికి కాఫీ పంపించు వదినా!" అనగానే మాయ వదినతో ఆ మాట చెప్పివచ్చి అక్కడే నిల్చుంది మాయ మేనత.

"అబ్బాయికి ఉద్యోగమా?" మాయ తల్లి అడిగింది అనంత్‌ని. ఆఫీసర్ ఉద్యోగమని జీతం ఎంతోకూడా చెప్పి "తల్లి. తండ్రి. అబ్బాయి అంతే. ఇంకే బాదరబందీ లేవు. అప్పు-సొప్పులేవు." అన్నాడు.

"కట్నం ఎంత ఇవ్వాలో?" మేనత్త అడిగింది.

"అమ్మాయి నచ్చింది - కట్నం వద్దు. అన్నట్టు అబ్బాయిది మీ కులంకాదు. కాని ఈ కాలానికి ఇవన్నీ పట్టించుకుంటె - ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు కావటం కష్టమేకాదు - అసంభవం కూడా" అన్నాడు.

మాయ తల్లి ప్రాణం ఉసూరు మంది. మాయ వదిన- పెదమ్మాయి చేత అనంత్‌కు కాఫీ పంపించింది. మాయ మేనత - "మారు అబద్ధాలాడి ఓ పెళ్ళి చేయమన్నారు. అబ్బాయి - అమ్మాయి ప్రేమించుకుని పెళ్ళి చేసుకున్నారు. మాకేం తెలియదని చెప్పితే సరి ఇంకా ఎన్నాళ్ళు - దాని ఉసురు మనకు? నాకు కొడుకులే వుంటేనా ..?" అంది.

అనంత్ నవ్వి - "ఔను. వారి ఆలోచన బాగుంది. పోతే అబ్బాయిది మీ కులం అని చెప్పి పెళ్ళి చేసేయండి. ఎవరు అడగొచ్చారు..? అంతగా అయితే తిరుపతి కొండమీదో - యాదగిరి గుట్టమీదో పెళ్ళి చేసేయండి. ఆ మీదట - కులం గురించి తెలిసినా మీకుగాని అటు అమ్మాయికి గాని ఎవరూ దోషం ఇవ్వరు. చేటుకాలం వచ్చిందని అంటారే కాని..." అన్నాడు. మాయ వదిన నవ్వి - "అబ్బాయి బాగుంటాడా?" అడిగింది అనంత్‌ని. పెళ్ళి చూపులు అవేనని తెలిసి వుంటే- ఆడవాళ్ళు అనంత్‌తో ఇట్లా మాట్లాడేవాళ్ళు కాదేమో. మాయ వదిన మళ్ళీ ఆ మాటే అడగబోతున్నప్పుడు.

"చూస్తున్నారుగా- మీరే చెప్పాలి" అన్నాడు అనంత్.


మాయ తల్లి అర్థం కానట్టు అనంత్ వైపు చూసింది. మాయ వదిన "మా మాయ అదృష్టవంతురాలు. మన్మధుడు, బృహస్పతుల పోలికల్ని పుణికిపుచ్చుకున్న మొగుణ్ణి తెచ్చుకుంది" అంది. మాయ మేనత్త "మా నాయనే... అని అంత దూరంనుంచే అనంత్ తలమీంచి చేతులు తిప్పి తన తలమీద వేళ్ళ మెటికలు విరుచుకుంది.

"నేను వెళ్తాను" అన్నాడు అనంత్. ఆ తర్వాత అంతా నిశ్శబ్దంగా కూర్చుంది. "వదినా! ఏదైనా చెప్పు అబ్బాయితో" అంది మాయ తల్లితో - మాయ మేనత్త.

"దానికి 23 ఏళ్ళుకూడా దాటాయి. ఇంకో 20 ఏళ్ళైనా పెళ్ళి చేయగలమని నాకు తోచదు. ఐనా ఏం చేయను. అబ్బాయిది మన జాతి కాదట కదా?" అంది మాయ తల్లి కంటతడి పెట్టుకుంటూ.

"అబ్బాయిది మన జాతి కాదని ఎవరికైనా ఎందుకు చెప్పాలి? అవన్నీ తర్వాత చూచుకుందాం." అని, "అబ్బాయ్! నువ్వు ఉద్యోగం చేస్తున్నది ఖాయమే ఐనట్లైతే మాయని నీ కివ్వటం ఖాయమే. నువెళ్ళిరా నాయనా! మాయ చేత మిగతా విషయాలు తెలియపరుస్తాం" అంది మాయ మేనత్త. ఆమెకు మగ సంతానం లేని కారణాన్ని తనకు కొడుకుగా ఈడయ్యే ఏ కుర్రాణ్ణి చూచినా ఆమెకు అమిత వాత్సల్యం - అమిత నమ్మకం.

అనంత్‌కు మాయ తల్లి చాలా లౌకికం గల మనిషిగా కనిపించింది. ఈ సంబంధం 'ఔనని' తన ఆడబిడ్డ చేత, కోడలు చేత అనిపించింది కాని - తాను మాత్రం అనలేదు, అని.



ఇంకోరోజు మాయ సమయం చూసి అనంత్‌తో "మా వాళ్ళ మీద మీ మంత్రాలన్నీ బాగానే పారాయ్" అంది. అనంత్ నవ్వి - "పిచ్చి మాయా! అవి మంత్రం కాదు - తంత్రం కాదు. వాళ్ళ అవసరం. అవసరం మనిషిచేత చాలా పనుల్ని చేయిస్తుంది" అన్నాడు.

"కట్నం వద్దన్నారట ఎందుకూ?" అడిగింది మాయ. అనంత్ నవ్వి "కట్నం యాచన కిందికి వస్తుంది. యాచన పురుషుని గొప్పతనాన్ని నాశనం చేస్తుంది. యాచించాలని బుద్ధిపుట్టగానే విష్ణువంతటి వాడు వామనుడయ్యాడట" అన్నాడు. అనంత్ వైపు చూస్తూనే ఉండిపోయింది మాయ.

దగ్గర్లో వున్న మహూర్తం చూసి ఇరువైపుల పెద్దవాళ్ళు అనంత్, మాయల పెళ్ళి జరిపించారు. పెళ్ళి చాలా సింపుల్‌గా జరిగినా చక్కగా జరిగింది. ఫార్మాలిటీస్ వేడుకలు తీసేసి పెళ్ళికి ఏది అవసరమో అది మాత్రం జరిపించి పెళ్ళి చేయటం చాలా మందికి నచ్చింది. కాని ఆ మాట పైకెవరూ అనలేదు.

మాయా, అనంత్ ఇద్దరూ తెలివైనవాళ్ళు. సుఖం దొరక్కపోతే దాన్ని సంపాయించే యోగ్యత. అర్హతలు సంపాయించి సుఖపడటం చేతనైనవాళ్ళు. అందుకు వాళ్ళ జీవితం సుఖంగానే సాగిపోసాగింది. కాని మనుషులన్న తర్వాత చిన్నదో, పెద్దదో పొరపాటంటూ చేయకుండా ఎవరూ ఉండలేరేమో - అందుకే మాయ పెళ్ళై ఏడాదైనా కాకముందే తల్లైంది. ఏకంగా ఇద్దరాడపిల్లలు పుట్టారు. "ఇదేమిటి? మనం కూడ 'ఇంత తెలివితక్కువదా, నిర్లక్ష్యంగా ఉండగలమా?' అని వాళ్ళ గురించి వాళ్లు తెలుసుకుని - జాగ్రత్త పడేలోగా - ఇంకో ఏడాది గడవటం, ఈ సారి కవలపిల్లలే పుట్టినా - ఒక్క ఆడ, ఒక్క మగ పుట్టారు. రెండేళ్ళలో నలుగురు పిల్లల్ని కన్నారు - మాయా, అనంత్ కూడా. ఇలాటి పరిస్థితులనే 'విధి' అని అంటారేమో!

ఎంతో కట్టుదిట్టంగా - సంసారం గడపాలనుకున్నా. ఎంత తెలివిని ఉపయోగించినా వస్తువుల ధరలన్నీ మితిమీరిన విధానంలో పెరిగిపోవటం వల్ల. సుఖంగా జీవితం గడపటం అనంత్ వాళ్ళకి సాధ్యం కావటం లేదు.

ఓ రోజు ఉదయం పూట కాఫీ త్రాగుతోన్నప్పుడు - మాయ - అనంత్‌తో "నెస్‌కెఫ్ డబ్బా చిన్నది - ఆరు రూపాయల చిల్లర, ఇంత క్రితం దీనికన్నా పెద్ద టిన్ను నాలుగు రూపాయలకు దొరికేది" అంది. అనంత్ సమాధానం ఇవ్వలేదు. మాయే మళ్ళీ "పాలధర లీటర్‌కి మూడున్నరట!" అని - మళ్ళీ కొంచెం ఆగి - "పోయిన్నెలంతా రెండు పూటలా కాఫీ తాగటానికి ఎంతో ఇబ్బందిపడ్డాం చూడబోతే ఈ దేశంలో పుట్టినందుకు రెండు పూటలా కాఫీ తాగేందుకు కూడా నోచుకోలేకపోతున్నాం" అంది బాధగా.

"రేపట్నుంచి కాఫీ చేయటం మానేయి మాయా, దేశాన్ని తిట్టడం అయినా తగ్గిపోతుంది" అన్నాడు అనంత్.

మాయ నవ్వి "ఇంటి అద్దె పది రూపాయలు పెంచారండి. లేకపోతే ఇల్లు ఖాళీ చేయమంటున్నారు. పప్పు దినుసులు. నూనె ధరలు పెరిగిపోయాయి. కిరోసిన్ అసలే దొరకటంలేదు. వంటచెరుకుతో వండలేక చస్తున్నాను. పిల్లలకు గుడ్డలు చిరిగాయి, తలా ఒకటో అరా కొందామంటే గుడ్డల ధరలు మండిపోతున్నాయి" అంది.

"మాయా! రోజుకు ఒక్కపూటే వండు మాయా - దాన్నే మూడు పూటలు తిందాం. పిల్లలందరికీ రెండు జతలకన్నా గుడ్డలు వద్దు. బంధువుల రాక స్నేహితుల కంపెనీ వద్దు. సినిమా చూడాలని అనిపించినప్పుడు అటూ ఏదైనా పార్కుకి అందరం కలిసి వెళ్దాం. పండుగలు, పుట్టిన రోజులు చేయటం మానేయి. రోజులు బాగుపడ్డాక మళ్ళీ మామూలుగా బ్రతుకుదాం" అనంత్ అన్నాడు.

"రోజులు బాగుపడతాయా? మళ్ళీ రూపాయికి నాలుగు సేర్ల బియ్యం, సేరు నెయ్యి, రెండుసేర్ల నూనె - అట్లాంటి కాలం వస్తుందా? చిన్నపిల్లలా అడిగింది భరను.

"ఆ కాలం పోయి - ఈ కాలం వచ్చినట్టు, ఈ కాలం పోయి - ఆ కాలం రావచ్చుగా" అన్నాడు - మరీ చిన్నగా నవ్వుతూ అనంత్.

అనంత్ చెప్పిన సలహాలన్నీ మాయ పాటించింది. ఒక్కపూట వండి మూడు పూటలు తినటం - కాఫీ బొత్తిగానే మానెయ్యటం.... మొదలగునవన్నీ - కాని 2, 3 నెలలకన్నా పాటించలేకపోయింది. కాఫీ మీద - సినిమాల మీద, చిన్నచిన్న టిఫిన్ల మీద ప్రాణం కొట్టుకోసాగింది. పిల్లలని సముదాయించటం - వాళ్ళ చిన్న చిన్న కోరికల్ని కూడా తీర్చలేకపోవటం - తనకు చేతకానప్పుడు -

"సలహా 'ఆముదం' లాటిదండీ. దాన్నివ్వటం తేలిక - తీసుకోవటమే కష్టం" అంది - భర్తతో మాయ.

"ఏమైందిప్పుడూ?" అడిగాడు. భార్య వైపు ఆప్యాయతగా చూస్తూ - "మొన్న ఉగాదినాడు కూడా ఇంట్లో పండుగ వద్దన్నారు. ఏడాదికి ఈ ఒక్క పండుగైనా చేసుకునే వాళ్ళం. కనీసం గారెలైనా చేసి - తలా "రెండు పెట్టమని పిల్లలు దీనాతిదీనంగా అడుగుతుంటే - నా కడుపు తరుక్కుపోయిందండీ. రెండు రోజుల్లో దీపావళి వస్తుందేమో! అప్పుడు మళ్ళీ పండుగ వద్దా?"

"పిల్లలకి మంచి స్కూల్లో చదువు కావాలంటావు. అటు ఇన్సూరెన్స్ ఇటు మార్గదర్శి చిట్‌ఫండ్ నిలపొద్దంటావు... అవి అటు కడ్తూ ఇటు మళ్ళీ మనం సరదాగా వుందామంటే - ఇద్దరం సంపాయించినా దరిద్రంగానే వుంటుంది మరి. పెద్ద దానికి 'అపెండిసెక్టమీ' ఆపరేషన్ చేయించామా? 8 వందల ఖర్చు - రెండవ దానికి కంటి కద్దాలు. మూడవ దానికి ఏదో మాయ రోగం - బాబుకు జీర్ణకోశంలో వ్యాధి - వీళ్ళందరికీ మంచి మందులు కావాలని, డాక్టర్లంటారు - ఇంట్లోకి తలిలేని వస్తువులు చౌక ధరకు కావాలని నువ్వంటావు-


# ఉబ్బసానికి మూలిక

ఉబ్బసాన్ని తగ్గించు మూలిక ఒకటి రాజస్థాన్ వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ కన్హయ్యలాల్‌గారి మనుమడు శ్రీ కేశవ మోహన్ లాల్‌చే (పేదవారికి) పంచిపెట్టబడుచున్నది.

ఈ మూలికను ఒక సన్యాసి శ్రీ కన్హయ్యలాల్‌కు ఇచ్చారు. 40 సంవత్సరాలకు పైగా ఆయన ఉచితంగా పంచిపెట్టారు. ఆయన నిస్వార్థ సేవకు మెచ్చి ప్రభుత్వం ... ఇచ్చింది. ఈ సత్కార్యాన్ని తన మనుమనికి అప్పగించి ఆయన సన్యాస ఆశ్రమము స్వీకరించారు. ఇప్పుడు ఆయన మనుమడు ఈ కార్యభారాన్ని కొనసాగిస్తున్నారు. అందుచే భాగ్యవంతులు ఈ సత్కార్యానికి విరాళమియ్యవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకమంది ఉబ్బసం రోగులు దీర్ఘకాల వ్యాధి పీడితులుకూడా ఈ మూలిక మూడు మోతాదులు సేవించి ఉపశమనం పొందారు. ఈ మూలికకోసం ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

**శ్రీ కేశవ మోహన్ లాల్**
6. హరలాల్ దాస్ లేన్.
(శోభాబజార్ పార్క్), కలకత్తా-6.



ఈ చిత్రంలో ముగ్గురు అపోలో యాత్రికులను ఇద్దరు సోయుజ్ యాత్రికులను, రెండు రోదసీ నౌకల అనుసంధానాన్ని. వాటిని ప్రయోగించిన రెండు రాకెట్లను. ప్రయోగ చిహ్న ఫలకాన్ని చూడవచ్చు.

పిల్లలేమో పండుగ సరదాలు కావాలంటే ఇదివరకు ఎలా వున్నా ఇప్పుడు ఏకంగా ఇవన్నీ సాధ్యంకావు మాయా......." అన్నాడు అనంత్.

మాయ సమాధానం ఏం ఇవ్వలేదు. రాత్రంతా కూడా నిదురపోకుండా అలాగే కూచుంటే "బ్రతుకులోని బాధలకు పరిహారంగా ఆకలు, నిద్రను దేవుడు మనకు ప్రసాదించాడు. నువ్వెందుకు నిదురపోవడం లేదు మాయా'' అన్నాడు. భర్తమాట త్రోసిపేయలేక మాయ కళ్ళు మూసుకుంది, కాని నిదుర రాలేదు.

*  *  *

ఉగాది వచ్చింది-పోయింది. అనంత్ పిల్లలకి ఓ రోజు గడిచిపోయింది. అంత కన్నా విలువ ఆ కుటుంబంలో సంవత్సరాది కూడా తీసుకరాలేకపోయింది.

ఉన్నట్టుండి పండుగ తెల్లవారి అనంత్ కొడుక్కి కడుపులో నొప్పి ఏదో బైలు దేరింది. అబ్బాయిని బుజాలమీద వేసుకుని ఫామిలీ డాక్టరు దగ్గరకు వస్తే గవర్నమెంటు హాస్పిటల్లో పని చేస్తొన్న తన స్నేహితుడికి ఉత్తరం ఒకటి రాసిచ్చి "పెద్ద ఆసుపత్రికి తీసుకవెళ్ళండి. ఆ డాక్టరుకి 1, 2 వందలు చేతిలో పెడితే మీ అబ్బాయికి ఇంకేం భయం ఉండదు. డాక్టరు తెలివిగలవాడే కాదు. మంచి ఉత్తముడు. చక్కని హస్తవాసి కలవాడు." అని చెప్పాడు. అనంత్ వాళ్ళ ఫామిలీ డాక్టర్.

అకస్మాత్తుగా 2, 3 వందలు కావాలంటే మాటలా? ఆ డబ్బు సేకరణకి భార్యాభర్తలిద్దరూ బాగానే ఇబ్బందిపడ్డారు. ఎలాగో ఓలా డాక్టర్‌తో మాట్లాడి - డాక్టర్ చేతిలో డబ్బుంచి, కొడుకుని డాక్టరికి అప్పగించాడు అనంత్... కాని అది ఏ పాపిష్టి ఘడియో కాని- భుజాల మీద వేసుక వెళ్ళిన అబ్బాయిని చేతుల్లో పట్టుకుని బైటకు వచ్చారు... "ఎందుకిట్లా జరిగింది - డబ్బిచ్చాక కూడా" అని డాక్టర్‌ని అనంత్ అడిగితే —

"గ్యాస్ట్రోలో కూడా కత్తి వచ్చిందండీ .. మీ బాబే కాదు - ఇంకా చాలా మంది ఈ పాడు లోకాన్ని వదిలి వెళ్ళిపోయారు" అన్నాడు డాక్టరు తన ముఖాన్ని ఇంకోవైపు తిప్పుకుంటూ.

ఆ రోజుల్లోనే ఎస్. బి. మోహన్‌కు, అనంత్‌కు పరిచయం ఏర్పడి చిన్నరకం స్నేహంలోకి మారింది. తరుచూ అనంత్ ఇంటికి మోహన్ వచ్చి వెళ్తూండేవాడు. అనంత్ స్వభావం, వ్యక్తిత్వం, ఆదర్శాలు ఇవన్నీ మోహన్‌కు ఎంతో ఇష్టంగా అనిపించేది. అనంత్ అంటే ఓ రకం గౌరవమే కాదు - భక్తి కూడా ఏర్పడింది మోహన్‌కు.

ఉన్న ఒక్క కొడుకు పోగానే. మాయకు - అనంత్‌కు జీవితమంటే చాలా నిరాశ ఏర్పడింది. చావలేక బ్రతుకుతున్నటు బ్రతకసాగారు. ఈ లోగా ఉన్నటుండి మూడవ అమ్మాయికి కడుపుల నొప్పి వచ్చినప్పుడు భార్యాభర్తలిద్దరూ అరచేతులో ప్రాణాలు పెట్టుకుని అమ్మాయిని తీసుకుని హాస్పిటల్‌కి పరుగెత్తారు. చేతిలో డబ్బేంలేదు. ఏదో మొండి ధైర్యంతోనే వెళ్ళారు. హాస్పిటల్ వెళ్ళాక కొన్ని వాంతుల తర్వాత అమ్మాయి కోలుకుంది. "ఫుడ్ పాయిజనింగ్ ఏదో జరిగింది. పైగా అమ్మాయి అంత బలహీనంగా వుందేం? మంచి బలమైన ఆహారం ఇవ్వరా? అని ఇంటికి వెళ్ళాక వాడడానికి కొన్ని మందులు రాసిచ్చాడు డాక్టర్. ఇంటికి వచ్చాక "మందులకి డబ్బుందా? అడిగింది మాయ అనంత్‌ని. అనంత్ సమాధానం ఏం ఇవ్వలేదు. మళ్ళీ మాయనే అంది. "మనకు బట్టతల వచ్చాక 'అనుభవం' అనే దువ్వెన దొరుకుతుందట- కాని ఏం చేసుకోను? నేను మీతో ఎన్నో సార్లు చెప్పాను. ఈ కాలంలో దొడ్డిదారి సంపాదన లేకపోతే బ్రతకలేం - సంసారం చేయలేమని. మీరు వింటారా? వినరూ? ... ఈ దారిద్ర్యం. ఈ పాడుకాలం నా పిల్లలందరినీ తినేసేలా వుంది" అని ఒకటే ఏడుపు... పిల్లాడు పోయిన రోజు కూడా అంతగా ఏడవలేదు మాయ.


ఆ రాత్రంతా కూచుని అనంత్ ఏమి యోచించాడో గాని - తెల తెల వార్తొన్నప్పుడు మాయని దగ్గరకు పిల్చుకుని ఓ గంటసేపు తనయోచనల గురించి చెప్పాడు. అన్నీ విన్న మాయ "మీ యిష్టం. మీరేం

చెప్పనా వింటాను. ఈ దరిద్రపు బ్రతుకు కన్నా - ఇంకే బ్రతుకైనా ఎయమేనేమో అనిపిస్తుంది. ముఖ్యంగా నా పిల్లలకు - మంచి భోజనం, గుడ్డలు, చదువు. రోగాలొస్తే మంచి మందులు కావాలండి. ముగ్గురు ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు కావాలి వాళ్ళకోసం నన్ను ఏం చేయమన్నా చేసాను" అని.

అనంత్ ఆ రోజు బాంక్‌కి వెళ్ళలేదు పిల్లలతో, భార్యతో ఆ రోజంతా చాలా తృప్తిగా గడిపాడు. తన నియమాన్ని భంగం ఐనా - తిరిగి తొందర్లోనే ఇస్తానని మోహన దగ్గరినించే ఓ రెండు వందల రూపాయలు జీవితంలో మొదటిసారి అప్పు తీసుకుని - భార్యని, పిల్లలని హోటల్‌కు, థియేటర్‌కు తీసుకువెళ్ళి - తనకు తోచినంతలో - చాలా సరదాగా గడిపి ఇంకో రోజు బాంక్‌కు వెళ్ళాడు అనంత్.

అన్నటుంచి సాయంకాలం బాంక్‌లో డబ్బుపోయిందని 5 లక్షల రూపాయల దొంగతనం జరిగిందని తెలియగానే అక్కడున్న ప్రతివ్యక్తీ పిడుగు పడ్డట్టుగా అదిరిపడ్డారు. క్షణాలమీద పోలీసు వ్యానుల రాక ఆ తతంగం అల్లరి ఆరంభం అయింది. ఈ డబ్బు ఇలా పోవటం గురించి పట్నం అంతా చిత్ర విచిత్రాలుగా చెప్పుకున్నారు ఎక్కడచూసినా జనం గుంపులు గుంపులుగా నిల్చుని ఉన్నారు.

రెండు రోజులైనా అనంత్ జాడ లేక పోవటం, బ్యాంక్‌లో వాళ్ళందరికీ విపరీతంగా అనిపించి, క్షణం అనంత్ మీదికి అనుమానం కూడా వచ్చింది! "ఆ డబ్బు అనంత్‌గాని తీయలేదు కదా" అని. లేక అనంత్‌కి దొంగ ఎవరో తెలియటంవల్ల



ఏజెంట్లు : (1) పటేల్ ... స్టోర్స్, నారాయణ వీధి, విజయవాడ-1, ఆ. ప్ర. (2) శర్మా బ్రదర్స్ (...) కందస్వామి రోడ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (ఆం.ప్ర)



మావాళ్ళంటే మీకస్సలు ఇష్టంలేదు—"

"ఎవరన్నారే అలాగని! మీ అత్తగారంటే నాకెంత ఇష్టమో తెల్సా!"

దొంగని వెతకటానికి వెళ్ళలేదు కదా అనుకున్నారు. రెండు రోజులనుంచి మాయ కూడా ఆఫీసుకి రాలేదు. ఆఫీస్ స్టాఫ్, పోలీసు దళం అనంత్ ఇంటికి వెళ్ళేసరికి భార్యాభర్తలిద్దరూ అమితమైన దుఃఖంలో మునిగి వున్నారు. బ్యాంక్‌లో డబ్బు దొంగతనం జరిగిన విషయం ఒక క్లర్కు అనంత్‌తో చెప్తూ "ఈ గొడవల్లో మిమ్మల్ని అందరం మరచిపోయామండి, ఇంతకూ దొంగ ఎవరో మీకుగాని తెలుసా అండీ!" అని అడిగాడు.

"తెలుసు" అని అనంత్ అనగానే అక్కడ గుమిగూడిన వాళ్ళలో కలకలం బయలుదేరింది. ఎస్. ఐ. మోహన్ వడివడిగా వచ్చి అనంత్ ముందు నిలిచి "ఆ దొంగ ఎవరండీ" అని అడిగారు, ఆవేశంగా, ఆతృతగా.

"నేనే. నేనే ఆ దొంగని మాయనికూడా మోసంచేసి ఆ డబ్బు దొంగతనం చేశాను దారిద్ర్యానికి తట్టుకోలేక. కాని విధి చేసిన విచిత్రం చూడండి. నేను దొంగిలించిన ఆ డబ్బుని నా దగ్గర్నుంచి ఇంకెవరో దొంగిలించారు. నేనిప్పుడు నిరాధారంగా భ్రష్టుడ్ని అయిపోయాను!" అని గోడకేసి తల బాదుకుంటూ ఏడిచాడు అనంత్.

అనంత్‌ని దొంగగా ఎవరూ ఊహించలేకపోయారు. కాని దొంగతనం చేసినట్టు తానే ఒప్పుకోవటంవల్ల అనంత్‌కి 5 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించింది ప్రభుత్వం.

ఎవరు చేసిన నేరాన్నో అనంత్ తన మీద వేసుకుని ఉంటాడని లేక ఏదో బలవత్తరమైన కారణంవల్ల ఈ నేరాన్ని అనంత్ చేసి వుంటాడని అనుకున్న ఎస్. ఐ. మోహన్ - "5 ఏళ్ళ వరకు మాయని పిల్లల్ని ఎవరు చూసుకుంటారని - ఇట్లా చేశావ్ అనంత్?" అని అడిగాడు అనంత్‌ని. ఆ ప్రశ్నకు సమాధానం ఏం ఇవ్వలేదు అనంత్. మోహన్ ముఖంలోకి అదోలా నవ్వి వూరుకున్నాడు.

అనంత్ నించి దొంగిలించబడ్డ 5 లక్షల గురించి ప్రభుత్వం ఏం అన్వేషణ జరిపిందో, లేక ఏం జరపలేదో - ఏం జరిగిందో మళ్ళీ వివరాలేమీ పేపర్లో కూడా రాలేదుకాని - చాలా మంది మరచిపోయినా అనంత్ మాత్రం ఓ సంవత్సరం ముందుగానే - జైలు నించి విడుదల అయ్యాడు.... ఎస్. ఐ. మోహన్ - [illegible] వెళ్ళి అనంత్‌ని ఇంటికి తీసుకువచ్చాడు.

ఆ రోజు అనంత్ కుటుంబం - చాలా పెద్ద ఎత్తులో - పండుగ జరుపుకున్నారు ఇంట్లో....

స్నేహితుని విడుదల సందర్భంలోని పండుగ సంతోషం మోహన్ పరిపూర్ణంగా అనుభవించి "ఇంక వెళ్తా అనంత్" అంటూ అనంత్‌తో చెప్తున్నాడు. అనంత్ "ఒక్క క్షణం ఆగండి" అని మోహన్ని పడగ్గదిలోకి తీసుకువెళ్ళి ప్రత్యేక [illegible] సామానులోనించి కొన్ని వందల రూపాయల నోట్లను తీసి మోహన్ చేతిలో ఉంచుతూ "బ్యాంక్‌నించి దొంగతనం చేయబడ్డ 5 లక్షల రూపాయలు ఇక తీసుకువెళ్ళండి. మిస్టర్ ఎస్. ఐ. గారూ" అన్నాడు.

మోహన్ వింత విధానంలో ఆశ్చర్యపోయి తేరుకున్నాక "నీ దగ్గర్నుంచి డబ్బు దొంగతనం కాలేదా!" అడిగాడు.

"లేదు, కాలేదు" అనంత్ అన్నాడు.

"అనంత్ ఆ దొంగతనం ఎందుకు చేశావు.. శిక్ష ఎందుకు అనుభవించావు? శిక్ష అనుభవించాక తిరిగి ఈ డబ్బు ఎందుకిస్తున్నావు...నీకేమైనా పిచ్చి పట్టిందా అనంత్!" అని అనంత్‌ని భుజాలు పట్టుకుని ఊపుతూ అడిగాడు మోహన్.

అనంత్ ప్రశాంత విధానంలో నవ్వి - "నాకేం పిచ్చిపట్టలేదు మోహన్! నేను దొంగిలించిన ఆ ఐదు లక్షలని ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో వేశాను. ఈ నాలుగు ఏళ్ళకు 5 లక్షలు వచ్చాయి. ఇంక ఈ డబ్బు నాకెందుకు? ప్రభుత్వానికిచ్చెయ్..." అని - 5 లక్షలు నివ్వెరపోయిన ఎస్. ఐ. మోహన్ చేతిలో పెట్టాడు మిస్టర్ అనంత్. ★